29-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అడుగు-అడుగులోనూ శివబాబా శ్రీమతాన్ని తీసుకోవాలి, తమ సమాచారమంతా బ్రహ్మా ద్వారా తండ్రికి ఇవ్వాలి"

ప్రశ్న:- ఒకే తండ్రి పిల్లలు అయినప్పటికీ కొందరు ప్రీతి బుద్ధి కలవారిగా, కొందరు విపరీత బుద్ధి కలవారిగా ఉన్నారు - ఎలా?

జవాబు:- ఏ పిల్లలైతే తమ పూర్తి సంబంధాన్ని బాప్ దాదాతో పెట్టుకుంటారో, ఏ విషయంలోనూ సంశయబుద్ధి కలవారిగా అవ్వరో, సత్యాతి-సత్యమైన లెక్కాపత్రాన్ని బ్రహ్మా ద్వారా శివబాబాకు వినిపిస్తారో, వారు ప్రీతి బుద్ధి కల పిల్లలు. ఒకవేళ ఏదైనా విషయం కారణంగా బ్రహ్మా నుండి లేక బ్రాహ్మణి నుండి అలిగి, ఉత్తరం రాయరో మరియు మాకు బ్రహ్మాతో ఎటువంటి సంబంధము లేదు, శివబాబానే స్మృతి చేయాలి అని ఎవరైతే అనుకుంటారో, వారి బుద్ధిని మాయ పట్టుకుంటుంది. వారు విపరీత బుద్ధి కలవారిగా అవుతారు.

పాట:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు... (ముఝ్ కో సహారా దేనే వాలే...)

ఓంశాంతి. తండ్రి కూడా పిల్లలకు ధన్యవాదాలు తెలుపుతారు. సహాయకులైన పిల్లలు ఎవరైతే ఉంటారో వారికి తండ్రి కూడా ధన్యవాదాలు తెలుపుతారు మరియు పిల్లల మహిమను చేస్తారు. అనంతమైన తండ్రి వచ్చారని ఇప్పుడైతే పిల్లలు తెలుసుకున్నారు. తండ్రి వచ్చేదే పతిత ప్రపంచంలోకి. ఓ పతిత పావనా రండి అని గాయనం కూడా చేస్తారు. కావున పతిత-పావనుడు వస్తారు, తప్పకుండా పావన ప్రపంచమైన స్వర్గాన్ని స్థాపన చేస్తారు, అందులో కొద్దిమంది మనుష్యులు ఉంటారు. పావన ప్రపంచం యొక్క మహిమ చేయడం జరుగుతుంది. పావన ప్రపంచంలో వారిని పిలిచేవారు ఎవరూ ఉండరు. పిలవడము ఈ పతిత ప్రపంచంలో పిలుస్తారు. భక్తులే తమను తాము పతితులుగా భావిస్తారు. తప్పకుండా ఒక్క భారత్ లోనే పావన దేవతల రాజ్యము ఉండేది. భారత్ లో పవిత్రత ఉండేది. గొప్ప షావుకారులుగా ఉండేవారు, చాలా సుఖంగా ఉండేవారు, ఇప్పుడు దుఃఖితులుగా ఉన్నారు. శివబాబాయే బ్రహ్మా తనువులో కూర్చొని అర్థం చేయిస్తారు. కావున బ్రహ్మా తనువును కూడా స్మృతి చేయాల్సి ఉంటుంది కదా. ఒకవేళ పిల్లలు దూరంగా వెళ్తే, ఉదాహరణకు మీరు మీ నగరాలకు వెళ్తే మీ అనంతమైన తండ్రి, ప్రియుడు ఎవరైతే ఉన్నారో, వారికి ఉత్తరమైతే రాయాలి కదా. శివబాబాకు బ్రహ్మా ద్వారా రాయాల్సి ఉంటుంది. బ్రహ్మా లేకుండా శివబాబా వినలేరు. శివబాబాను బ్రహ్మా ద్వారా స్మృతి చేయాల్సి ఉంటుంది కదా. చాలా మంది పిల్లలు - మేమైతే శివబాబాను స్మృతి చేస్తూ ఉంటాము, సాకారునితో ఎటువంటి సంబంధమూ లేదు అని భావిస్తారు. కానీ శివబాబా ఇక్కడ ఉన్నప్పుడు తప్పకుండా బాబాకు ఉత్తరం రాయాల్సి ఉంటుంది. శివబాబాకు బ్రహ్మా ద్వారా సమాచారాన్ని కూడా ఇవ్వవలసి ఉంటుంది. వినాశకాలే విపరీత బుద్ధి మరియు వినాశకాలే ప్రీతి బుద్ధి అని అంటూ ఉంటారు - ఎవరితో? శివబాబాతో, బ్రహ్మా ద్వారా. మేమైతే శివబాబానే స్మృతి చేస్తాము అని అనే మంద బుద్ధి కలవారు కూడా ఉన్నారు. శివబాబా అంటారు కదా - నన్ను స్మృతి చేసినట్లయితే మీ నావ తీరానికి చేరుకుంటుంది అని. కానీ వారు ఎక్కడ ఉన్నారు? తప్పకుండా ఇక్కడ ఈ తనువులో ఉన్నారు, వీరి ద్వారా చదివిస్తారు. నిరాకారునికి మీరు ఉత్తరం ఎలా రాస్తారు? ప్రియుడు ప్రేయసులకు, ప్రేయసులు ప్రియునికి ఉత్తరాలు రాస్తారు కదా. సత్యయుగం నుండి మొదలుకొని కలియుగ అంతిమం వరకు మనుష్యులు, మనుష్యులకు ఉత్తరాలు మొదలైనవి రాస్తూ వచ్చారు. ఇప్పుడు ఆత్మలు పరమాత్మను కలుసుకుంటారు, వారికి ఉత్తరాలు రాస్తారు. నిరాకార పరమపిత పరమాత్మతో మాట్లాడుతారు. కావున బ్రహ్మా ద్వారా వారితో సంబంధాన్ని పెట్టుకోవాల్సి ఉంటుంది. బ్రహ్మా ద్వారా ఉత్తరం రాసినప్పుడే తప్పకుండా స్మృతి చేస్తున్నారు అని శివబాబా భావిస్తారు. కొందరి బుద్ధిని మాయ పూర్తిగా పట్టుకుంటుంది లేదా దేహాభిమానంలోకి వస్తారు, అప్పుడిక ఉత్తరాలు కూడా రాయరు, మర్చిపోతారు. ఇప్పుడు ఉన్నది వినాశ కాలే విపరీత బుద్ధి. పాండవులది ప్రీతి బుద్ధి. గీతా భగవంతుడు శ్రీకృష్ణుడు అని వారు భావిస్తారు. అచ్చా, శ్రీకృష్ణుడు అని భావించినా కానీ వారికి ఉత్తరం రాయాల్సి ఉంటుంది. శివబాబాకు కూడా రాయాలి. శ్రీమతము తప్పకుండా తీసుకోవాలి. శివబాబాను స్మృతి చేస్తాము అని అంటారు. కానీ సాకార బ్రహ్మా లేకుండా సలహా అయితే లభించదు. మంచి-మంచి ఫస్ట్ క్లాస్ పిల్లలు - మా యోగము శివబాబాతో ఉంది, మేము వారికి సహాయం చేస్తూ ఉంటాము అని రాస్తారు. అది కూడా బ్రహ్మా ద్వారా, తండ్రి లేకుండా తాతగారి వారసత్వాన్ని తీసుకోలేరు. అడుగు-అడుగులోనూ సలహా తీసుకోవలసి ఉంటుంది. బాబా వద్దకు ఇటువంటి సమాచారాలు వస్తాయి. బ్రహ్మా నుండి లేక బ్రాహ్మణి నుండి అలుగుతారు. ఇక మాయ పూర్తిగా ముఖాన్ని తిప్పేస్తుంది. ఏమని అర్థం చేసుకోవాలంటే - అడుగడుగులోనూ మనం శివబాబా నుండి శ్రీమతాన్ని

తీసుకోవాలి మరియు బాబా, ఈ పరిస్థితిలో ఏం చేయాలి అని అడగాలి.

పిల్లలూ, సంతోషంగా, సంతుష్టంగా ఉన్నారా? అని బాబా ఎల్లప్పుడూ అడుగుతూ ఉంటారు. ఒకటేమో - శారీరక అనారోగ్యము, రెండవది - ఆత్మిక అనారోగ్యము. బాబా, మేము ఆనందంగా ఉన్నాము, మాపైన మాయ దాడి చేయడం లేదు అని ఎప్పుడూ ఉత్తరం కూడా రాయరు. అచ్ఛా, వారికి అన్నీ తెలుసు, అయినా కానీ - ఈ విషయంలో కూడా నేను రైట్ గా ఉన్నానా లేక రాంగ్ గా ఉన్నానా? అని వారి నుండి సలహా అయితే తీసుకోవలసి ఉంటుంది కదా. యోగం పూర్తిగా లేకపోతే తలక్రిందులుగా అయిపోతారు. వినాశకాలే ప్రీతి బుద్ధి కల పిల్లలు తండ్రి వద్దకు రావాలి. తండ్రి ఇక్కడ కూర్చొని ఉన్నారు. వినాశన సమయంలో విపరీత బుద్ధి కలవారిగా అయ్యేవారు చాలా మంది ఉన్నారు, వారు తప్పుడు పనులు చేయడం మొదలుపెడతారు, తికమకపడతారు. శ్రీమతం తీసుకోకుండా అయితే పని జరుగదు. మార్గదర్శకుడు లేకుండా ఒంటరిగా అక్కడకు చేరుకోలేరు. ఎవరికీ మార్గమే తెలియకపోతే ఎలా వెళ్ళగలరు? మార్గదర్శకుని చేయి తప్పకుండా కావాలి. ఈదడానికి ఆధారం తప్పకుండా కావాలి. బాబా పిల్లలను అప్రమత్తం చేస్తూ ఉంటారు - ఏదైనా విషయంలో సంశయం ఉత్పన్నమయితే కనీసం వీరితోనైనా సంబంధాన్ని పెట్టుకోవాలి. శివబాబా మతం కూడా వీరి ద్వారానే లభిస్తుంది కదా. అకాలమూర్తుని ఈ రథము లేక ఆసనము విశేషంగా నిర్ణయించబడి ఉంది అని బాబా అర్థం చేయించారు. బాబా అంటారు - నేను వీరి రథము లేక ఆసనము యొక్క ఆధారాన్ని తీసుకుంటాను. ఇకపోతే నేను ఎవరిలోనైనా, ఎప్పుడైనా ప్రవేశించి నా సేవ చేసుకుంటాను. బాబా అర్థం చేయించారు - ఎవరైనా హనుమంతుని భక్తి చేస్తే వారికి ఆ సాక్షాత్కారాన్ని చేయిస్తాను. వారి భావనకు ఫలాన్ని ఇస్తాను. ఒకవేళ హనుమంతుని సాక్షాత్కారాన్ని చేయిస్తే ఇక అదే భావన కూర్చుండిపోతుంది. వారి వెనుక వేలాడుతూ ఉంటారు. బాబా ఎంతో అనుభవజ్ఞులైన ఈ రథాన్ని తీసుకున్నారు. వీరు వజ్రాల వ్యాపారిగా ఉండేవారు. ఇది కూడా అవినాశీ జ్ఞానరత్నాల వ్యాపారము. కల్ప-కల్పము ఈ రథములోకి వచ్చినప్పుడే కదా కార్యాన్ని చేయగలుగుతాను. ఏ విధంగానైతే క్రైస్టు ద్వారా క్రిస్టియన్లు రచించబడతారో, అదే విధంగా బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను రచిస్తారు కదా. రాశి కలుస్తుంది కదా. కావున నేను బ్రహ్మా రథంలోకి రావలసి ఉంటుంది. వీరి యొక్క జన్మల కథనే కూర్చొని అర్థం చేయిస్తాను. మొదటి జన్మ శ్రీకృష్ణునిది. వారి అనేక జన్మల అంతిమ జన్మలోనే నేను వస్తాను. ఇది ఏక్యురేట్ గా తెలియజేస్తాను. ఎవరైనా అడిగితే ఇలా చెప్పండి - మొదట బ్రహ్మా అయితే తప్పకుండా కావాలి అప్పుడే కదా వారి ద్వారా బ్రాహ్మణులు రచించబడతారు. వ్యక్త ప్రజాపిత బ్రహ్మా కావాలి. సూక్ష్మవతనంలో ప్రజాపిత ఉండరు. ప్రజాపిత బ్రహ్మా ఇక్కడ కావాలి మరియు నేను రావడం కూడా భారత్ లోనే వస్తాను. అప్పుడు ఘోరమైన అంధకారం ఉంటుంది. భక్తి యొక్క అర్ధకల్పము పూర్తవుతుంది.

ఓ పతిత పావనా రండి అని పాడుతారు కూడా. ఒకవేళ ప్రళయం జరిగినట్లయితే ప్రపంచం పావనంగా అవ్వలేదు. ప్రళయము అన్న పదము రాంగ్. ఎప్పుడైతే చాలా దుఃఖితులుగా, పతితులుగా అవుతారో అప్పుడు నేను వస్తాను. సత్య-త్రేతాయుగాలు పావన ప్రపంచము, ద్వాపర-కలియుగాలు పతిత ప్రపంచము. ఇక్కడ ఎన్ని కోట్ల మంది మనుష్యులు ఉన్నారు, సత్యయుగంలోనైతే ఇంత మంది అవసరం లేదు. కడుపు నుండి ముసలాలు వెలువడ్డాయి, దానితో తమ కులం యొక్క వినాశనాన్ని చేసుకున్నారు... అని చూపిస్తారు. ఇటువంటి కథలన్నీ కూర్చుని తయారుచేసారు. అలా కడుపు నుండి ఏ వస్తువూ వెలువడలేదు, ఇది బుద్ధి యొక్క పని. సైన్స్ ద్వారా కూడా ఇప్పుడు ఎంత సుఖము కలుగుతుందో చూడండి. ఇంతకుముందు ఈ గ్యాస్, విద్యుత్తు మొదలైనవేవీ ఉండేవి కావు. బాబా అయితే అనుభవజ్ఞులు. నేను వృద్ధ తనువులోకి వస్తాను అని వారు అంటారు, శ్రీకృష్ణునిదైతే వృద్ధ తనువు కాదు. శ్రీకృష్ణుడు ఏమైనా పతితులా. పతిత పావనా రండి అని అంటారు, కావున పతిత ప్రపంచంలోకి, పతిత శరీరంలోకి రావలసి ఉంటుంది. పతిత ప్రపంచంలో పావన శరీరము ఉండనే ఉండదు. ఇక్కడ ఆత్మలు కూడా తమోప్రధానంగా ఉన్నాయి కావున శరీరము కూడా తమోప్రధానంగా ఉంది. బంగారు యుగము, వెండి యుగము అని అంటారు కదా. మొదట బంగారు యుగము ఉంటుంది. అక్కడ ఆత్మ మరియు శరీరము రెండూ పావనంగా ఉంటాయి. తర్వాత ఆత్మ పతితంగా అయిపోతుంది. నేను వచ్చి ఆత్మలను నిర్వికారిగా (పావనంగా) తయారుచేస్తాను. మాయ ఎటువంటిదంటే అది మంచి-మంచి ఫస్ట్ క్లాస్ అయిన వారి చెవులను కూడా పట్టుకుంటుంది. బ్రాహ్మణి నుండి, బ్రహ్మా నుండి అలిగినా, సంశయం ఏర్పడినా, ఇక వెళ్ళిపోయినట్లే. మాయ ముఖాన్ని తిప్పేస్తుంది. ప్రీతి బుద్ధి కలవారి నుండి విపరీత బుద్ధి కలవారిగా అయిపోతారు. అప్పుడిక శివబాబా ద్వారా చదువుకోవడం విడిచిపెడతారు. కొందరు చదువుతారు కానీ పూర్తి ధారణ జరగదు, అప్పుడు బాబా అంటారు - ఫరవాలేదు, కేవలం రెండు విషయాలను దృఢంగా చేసుకోండి, బాబాను స్మృతి చేయాలి. ఇప్పుడు మీ బుద్ధి ఇక్కడ మరియు అక్కడ (ఇంట్లో) ఉండాలి. ఒక జిన్నూ యొక్క

ఉదాహరణ ఉంది కదా. నాకు పని ఇవ్వు లేకపోతే తినేస్తాను అని అనింది. బాబా కూడా అంటారు - నేను మీకు ఈ స్మృతి చేసే పనిని ఇస్తాను. ఒకవేళ స్మృతి చేయకపోతే మాయ కచ్చాగా తినేస్తుంది. స్మృతి కొరకు కొంత సమయాన్ని అయితే తీయాలి కదా. మొదట కొద్ది సమయము తీయాలి, ఆ తర్వాత ఎక్కువగా ప్రాక్టీస్ అవుతూ ఉంటుంది. బాబా అంటారు - మౌనంగా ఉండండి, కేవలం స్మృతి చేస్తూ ఉండండి. బాబా పైనా ఉన్నారు మరియు ఇక్కడ కూడా ఉన్నారు అని మీకు తెలుసు. మనం బాబా వద్దకు వెళ్ళాలి. బాబా ఈ శరీరములోకి వచ్చారని ఇప్పుడు మీకు అర్థమయ్యింది. స్మృతి చేయకపోతే మాయ కచ్చాగా తినేస్తుంది. కథలనైతే ఎన్నో తయారుచేశారు.

ఇంతకుముందు తెలివిహీనులుగా ఉండేవారు. ఇప్పుడు బాబా ఈ విధంగా అర్థం చేయిస్తారు - నేను వెళ్ళిపోతాను, అప్పుడు మీరు విశ్వానికి యజమానులుగా అవుతారు అని. మీ ఆత్మలతో మాట్లాడుతారు. ఆత్మనే శరీరము ద్వారా పరీక్ష పాస్ అవుతుంది. ఇప్పుడు బాబా అంటారు - దేహీ-అభిమానులుగా అవ్వండి, గృహస్థ వ్యవహారంలో ఉంటూ స్వయాన్ని అశరీరీ ఆత్మగా భావించండి. తండ్రిని ఎంతగా స్మృతి చేస్తారో, అంత లాభం ఉంటుంది. దీనికే యోగము అని పేరు పెట్టారు. నిజానికి ఇది స్మృతి, ఆత్మలకు తండ్రి పట్ల ఉండే ప్రీతి. వారిని స్మృతి చేస్తారు. ప్రేయసీ-ప్రియులకు కూడా పరస్పరం ఒకరి శరీరాల పట్ల ఒకరికి ప్రేమ ఉంటుంది. ప్రేయసీ-ప్రియుడు ఇరువురూ దేహధారులే. ప్రేయసి ఎదురుగా ఎప్పుడూ ప్రియుడు నిలబడినట్లే అనిపిస్తుంది. అలాగే ప్రియునికి ప్రేయసి కనిపిస్తుంది. ఇప్పుడు మీరు పరమపిత పరమాత్మని ప్రేయసులు. ప్రియుడు ఒక్కరే, మిగిలిన ఆత్మలందరూ ప్రేయసులు. నిరాకారుడైన తండ్రి ఈ సాకారుని ద్వారా మీకు మతాన్ని ఇస్తారు. మీరైతే ఆత్మను కానీ, పరమాత్మను కానీ చూడలేరు. అప్పుడప్పుడు కొందరికి ఆత్మ సాక్షాత్కారము జరుగుతుంది. మనుష్యులకు అసలేమీ అర్థం చేసుకోలేరు. బాబా లైట్ యొక్క సాక్షాత్కారాన్ని చేయిస్తారు ఎందుకంటే భావన కూర్చొని ఉంటుంది. చాలా ప్రకాశము, తేజోమయంగా ఉంది, ఇక ఆపండి, మేము సహనం చేయలేము అని అంటారు కదా. కళ్ళు ఎర్రగా అయిపోతాయి. బాబా అర్థం చేయిస్తారు - నేను ఒక నక్షత్రాన్ని. ఏ విధంగా లైట్ పురుగులు ఉంటాయి కదా ఫైర్ ఫ్లై. ఏ విధంగా దాని యొక్క లైట్ మెరుస్తుందో, అలాగే నక్షత్రం వలె ఆత్మ వెళ్ళిపోతుంది. (వివేకానందుని ఉదాహరణ) కావున ఎవరికి ఎటువంటి భావన ఉంటుందో వారికి అటువంటి సాక్షాత్కారమే జరుగుతుంది. బాబా కూర్చొని అర్థం చేయిస్తారు - మీ ఈ భావన కొనసాగుతూ వస్తుంది, కావున నేను అదే రూపంలో సాక్షాత్కారము చేయిస్తాను. ఏ విధంగా ఆత్మ ఉంటుందో అలాగే పరమాత్మ ఉంటారు. కానీ వారు జ్ఞానసాగరుడు. ఆత్మ కూడా చైతన్యమైనది. సంస్కారాలన్నీ ఆత్మలో ఉన్నాయి. తండ్రిలో కూడా - స్థాపన, వినాశనము, పాలన కర్తవ్యాన్ని చేసే సంస్కారము ఉంది. వారు త్రిమూర్తి కదా. శివబాబా గురించి కూడా ఎవరికీ తెలియదు. కావున త్రిమూర్తిలో పైన రచయిత అయిన శివుడిని మర్చిపోయారు. వాస్తవానికి గీతా భగవానుడు త్రిమూర్తి శివ, కానీ వారేమో త్రిమూర్తి బ్రహ్మ అని అంటారు. అరే, బ్రహ్మ-విష్ణు-శంకరులకు కూడా ఎవరో ఒక రచయిత ఉంటారు కదా? బ్రహ్మ పేరు వేరు, శివుని పేరు వేరు. లేకపోతే వారు రచయిత అని ఎవరిని అంటున్నారు, ఇది ఎవరికీ అర్థం కాదు.

తండ్రి వచ్చి పిల్లలకు అర్థం చేయిస్తారు. మీది ప్రీతి బుద్ధి. ఎవరిదైనా విపరీత బుద్ధిగా అయిపోతే వారు కౌరవుల వలె అయిపోతారు. వారు ఇక్కడకు వస్తారు కానీ పదవి తగ్గిపోతుంది. ఏదైతే జమ అయిందో అది సమాప్తమైపోతుంది. ఆ తర్వాత ప్రజలలోకి వెళ్ళి తక్కువ పదవిని పొందుతారు. చదువు ద్వారా ఎలా-ఎలా తయారవ్వగలరో ఈ సమయంలో చూడండి. బాబా అంటారు - పిల్లలూ, దేవతలుగా అవ్వాలనుకుంటే ఈ అశుద్ధమైన వస్తువును (విషాన్ని) విడిచిపెట్టాలి. ఒక్క తండ్రే సత్యమైన సద్గురువు, వారే ముక్తి-జీవన్ముక్తిలోకి తీసుకువెళ్ళేవారు. అందరూ ఒకే సమయంలో వెళ్ళాలి. అలాగని మధ్యలో నుండి ఎవరూ వెళ్ళిపోతారని కాదు. ప్రతి ఒక్కరూ తమ-తమ పూర్తి పాత్రను అభినయించాలి. తప్పకుండా మళ్ళీ చివర్లో దోమల వలె తిరిగి వెళ్ళాలి. గీతలో కూడా ఇలా రాసి ఉంది. కానీ శ్రీకృష్ణ భగవానువాచ అని రాయడం వలన గీత మహత్వమే సమాప్తమైపోయింది. తండ్రే రాకపోతే ముక్తిధామానికి ఎలా వెళ్ళాలి? మళ్ళీ తమ సమయానుసారంగా వచ్చి తమ పాత్రను అభినయిస్తారు. ఇది విస్తారంగా అర్థం చేయించడము. సారములో నన్ను స్మృతి చేయండి అనే అంటారు. భగవంతుడు ఒక్కరే, అంతే. మిగిలినవారంతా పిల్లలు. ఇప్పుడు మీరు త్రికాలదర్శులుగా అయ్యారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా సంతోషంగా, సంతుష్టంగా ఉండేందుకు అడుగు-అడుగులోనూ తండ్రి నుండి సలహాను తీసుకోవాలి. శివబాబాను బ్రహ్మా ద్వారా స్మృతి చేయాలి. తమ సమాచారాన్ని ఇస్తూ ఉండాలి.

2. ఎప్పుడూ ఏ విషయంలోనూ సంశయంలోకి రాకూడదు. బ్రాహ్మణి నుండి లేక బ్రహ్మా తండ్రి నుండి అలిగి చదువును విడిచిపెట్టకూడదు. సదా ప్రీతి బుద్ధి కలవారిగా ఉండాలి.

వరదానము:- సుఖ స్వరూపులుగా అయ్యి మొత్తం విశ్వంలో సుఖపు కిరణాలను వ్యాపింపజేసే మాస్టర్ జ్ఞాన సూర్య భవ

ఏ విధంగానైతే తండ్రి జ్ఞాన సాగరుడు, సుఖ సాగరుడు అదే విధంగా స్వయం కూడా జ్ఞాన స్వరూపులుగా, సుఖ స్వరూపులుగా అవ్వండి, ప్రతి గుణాన్నీ కేవలం వర్ణించడం కాదు కానీ అనుభవమవ్వాలి. ఎప్పుడైతే సుఖ స్వరూపపు అనుభవజ్ఞులుగా అవుతారో అప్పుడు సుఖ స్వరూప ఆత్మలైన మీ ద్వారా సుఖపు కిరణాలు విశ్వంలో వ్యాపిస్తాయి. ఎలాగైతే సూర్యుడి కిరణాలు పూర్తి విశ్వంలోకి వెళ్తాయో, అలాగే ఎప్పుడైతే మీ జ్ఞానము, సుఖము, ఆనందము యొక్క కిరణాలు సర్వాత్మల వరకు చేరుకుంటాయో, అప్పుడు మాస్టర్ జ్ఞాన సూర్యులు అని అంటారు.

స్లోగన్:- ఎవరైతే తమ మాటలు, సంకల్పాలు మరియు కర్మల ద్వారా దివ్యత్వాన్ని అనుభవం చేయిస్తారో వారే దివ్య జన్మధారీ బ్రాహ్మణులు.